✆ Off : 27768911
Res : 23023371

सहकार संरक्षण समिति
సహకార సంరక్షణ సమితి
Co-operative Movement Protection Council
STATE CONVENING COMMITTEE, ANDHRA PRADESH
1-10-134/11(3), Mayur Marg, Begumpet, Hyderabad - 500 016, A.P.

ఆర్యా ! ఆర్థిక స్వయం సమృద్ధి చేయు విధానం

విషయం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ - ఆర్థిక స్వయం సమృద్ధి చేయు విధానం - సహకార సంరక్షణ సమితి విజ్ఞప్తి.
- మూసివేత ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి - సహకార సంరక్షణ సమితి విజ్ఞప్తి.

60 వేల సహకార సంఘాలకు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార ఉద్యమ నాయకుడు, దార్శనికుడు, ఉద్యమ ప్రవక్త, 60 వేల సహకార సంఘాలకు నాయకత్వం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్‌ను మూసివేయాలనే మంత్రి వర్గ ఉపసంఘం ప్రతిపాదనలు పూర్తి విషయాలను సమీక్షించకుండా తీసుకున్న ప్రతిపాదనగా కనిపిస్తున్నది. ఈ సంస్థను అధ్యయనం చేసిన పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ యొక్క ఇంప్లిమెంటేషన్ సెక్రటేరియట్ సహకార సంస్థల పటిష్టతకు విద్య, శిక్షణ అత్యవసరమని పేర్కొంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకార విధానానికి మద్దతు తెలుపుతున్నందున మూసివేతను వ్యతిరేకించింది. కావాలనుకుంటే ప్రభుత్వము తాను యిస్తున్న ఆర్థిక చేయూతను ఒక సంవత్సరము తర్వాత ఉపసంహరించుకోవచ్చని సూచించింది. ఈ సూచనలకు భిన్నంగా మంత్రివర్గ ఉపసంఘము మూసివేయాలని ప్రతిపాదించడము ప్రజల, ప్రభుత్వ ప్రయోజనాల దృష్ట్యా ఏమాత్రము సహేతుకము కాదు.

భారత స్వాతంత్ర్య పోరాటంలో సహకార ఉద్యమాన్ని ఒక ఆయుధంగా తీసుకొని ప్రజలను చైతన్య పరిచిన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ స్వభావము, ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి రైతు, గ్రామీణ వ్యవస్థ అనుకూల స్వభావాలు, వారి పట్టుదలకు మరియు రాష్ట్ర ప్రభుత్వము ప్రకటిస్తున్న పాలనా దిశకు భిన్నంగా ఉంది ప్రతిపాదన .

## యూనియన్ ఆర్థిక స్వయంసమృద్ధి - ప్రాంతీయ సహకార యూనియన్‌లు

ఇప్పుడున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్‌లో, సహకార స్ఫూర్తియైన ప్రజాతంత్ర పాలన లేకపోవడం వలన ఉద్యోగుల ద్వారా అవసరమైన సేవలు సంఘాలకు అందించకపోవడం వలన తన ఆర్థిక వనరులను సమీకరించుకోలేక పోతున్నది. ఆర్థిక వనరుల సమీకరణకు విశాలమైన క్షేత్రమున్నప్పటికి ప్రజాతంత్ర పాలన మరియు అన్ని సంఘాలకు అందుబాటులో ఉండే నాయకత్వము లేకుండుటముచే యూనియన్ ఈ పరిస్థితి ఏర్పడింది.

ఏమైనప్పటికి రాష్ట్ర సహకార యూనియన్‌ను ప్రక్షాళన చేసి పటిష్టము చేయాల్సిన అవసరం ఉన్నదని సహకార సంరక్షణ సమితి భావిస్తున్నది. గత అనుభవాలు, ఇతర రాష్ట్రాలలో ఉన్న అనుభవాలను మిళితం చేస్తూ అన్ని రకాలైన సహకార సంఘాలకు నాయకత్వములో భాగస్వామి కల్పిస్తూ, ఈ నాయకత్వము వాటికి అందుబాటులో ఉండే విధంగా ఈ పథకము మీ ముందు ఉంచుతున్నాము.

## 6 ప్రాంతీయ సహకార యూనియన్‌ల ఏర్పాటు :

ప్రస్తుతము రాష్ట్ర సహకార యూనియన్‌కు 6 సహకార శిక్షణ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాలలో కార్యాలయము సిబ్బంది ఉంది. ఈ కేంద్రాలనే ఆధారం చేస్తూ ఆ కేంద్రము పరిధిలోని జిల్లాలకు ప్రాంతీయ సహకార యూనియన్ ఏర్పాటు చేయటం. దీనివలన అదనంగా ఖర్చు పెరిగే అవకాశము లేదు. ఈ విధంగా రాష్ట్రంలో 6 ప్రాంతీయ సహకార యూనియన్‌లు ఏర్పాటు అవుతాయి. అవి ఇవి :

1. హైదరాబాద్ ప్రాంతీయ సహకార యూనియన్, 2. వరంగల్ ప్రాంతీయ సహకార యూనియన్
3. అనంతపూర్ ప్రాంతీయ సహకార యూనియన్, 4. కడప ప్రాంతీయ సహకార యూనియన్
5. క్రిష్ణా ప్రాంతీయ సహకార యూనియన్, 6. తూర్పు గోదావరి ప్రాంతీయ సహకార యూనియన్

ఆయా సహకార శిక్షణా కేంద్రాలు ఆయా ప్రాంతీయ సహకార యూనియన్ పర్యవేక్షణలో ఉంటాయి.

Scanned by CamScanner

**పాలక వర్గము :** ఆ పరిధి జిల్లాలోని వ్యవసాయ పరపతి, మార్కెటింగ్, చేనేత, డయిరీ, బ్యాంకింగ్ బలహీన వర్గాల సంఘాల ప్రతినిధులు ఎన్నికై నిర్వహిస్తారు. వీటిలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, విద్యా ప్రబోధకులు, ప్రిన్సిపాల్, లెక్చరర్, సిబ్బంది ఉంటారు.

**అసలు సహకార సంఘాల నుండి ఎంత నిధులు సమీకరణ కావచ్చు ?**

ఇప్పుడున్న సిబ్బందికి విద్యా శిక్షణా కార్యక్రమాలకు రమారమి రూపాయలు 1.80 ~~లక్షలు~~ కోట్లు అవుతుంది. దీనిలో రూ. 1.40 లక్షలు ప్రభుత్వము గ్రాంటుగా ఇస్తున్నది. రూ. 40 లక్షలు మాత్రమే సమీకరణ జరుగుతుంది.

వ్యవసాయ పరపతి, మార్కెటింగ్, చేనేత, గృహనిర్మాణ, పట్టణ బ్యాంకులు, గీతా పారిశ్రామిక సంఘాలు, బలహీన వర్గాల సంఘాలు, మ్యాక్ సంఘాలు అన్నీ కలిపి రాష్ట్రంలో కనీసం 60 వేలు ఉన్నాయి.

ప్రతీ సంఘము, తన పాలక వర్గాల సభ్యులకు, నిర్వాహకులకు విద్యా శిక్షణా నిమిత్తము చట్టబద్ధంగా సెక్షన్ 44ఎ, రూల్ 36ఎ ప్రకారము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్‌కు విద్యానిదిని చెల్లించాల్సిన బాధ్యత ఉంది. 60 వేల సంఘాలలో 25 శాతం అనగా 15 వేలు విద్యానిధిని చెల్లించే కనీస స్థాయికి తప్పకుండా చేరుకుంటున్నాయి. సరాసరి కనీసంగా ప్రతీ సంఘము రూ. 3000/-లు విద్యానిధిగా చెల్లించాల్సి ఉంటుంది.

అనగా : 15000 X 3000 = రూ. 4,50,00,000 లు విద్యానిధిగా వసూలు అవుతుంది. లేదా విద్యానిధి చెల్లించే ఆర్థిక స్తోమతగల 12 రకాలైన సంఘాలను జతచేసిన అనుబంధంలో చూపిన విధంగా పరిశీలించిన ఆర్థిక వనరులలు రూ. 11.69 కోట్లు సమీకరణ ఉంటుంది.

**మరి ఇప్పుడు విద్యా నిది ఎందుకు వసూలు కాలేకపోతుంది ?**

- ముందు పేర్కొన్నట్లు సంఘాల భాగస్వామ్యము లేకపోవడము, ప్రజాతంత్ర నిర్వహణ లేకపోవడము.
- సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యల నివారణకు యూనియన్ ఏ మాత్రము పట్టించుకోకపోవడము.
- ఆచరణాత్మకమైన సహకార విద్య కార్యక్రమాలు లేకపోవడము

పై మూడు ముఖ్యమైనవి నిర్వర్తించక, విద్యానిధి వసూలుకు మాత్రమే కోరడము వలన ఆ సంఘాలు స్పందించక చట్టబద్ధమైన చెల్లింపు అయిన కూడా అవి చెల్లించకపోతున్నాయి.

**మరి ప్రాంతీయ యూనియన్ ఏర్పాటు అనంతరము విద్యానిధి వసూలు అవుతుందా ?**

అవుతుంది. ఎందుకంటే పైన పేర్కొన్న మూడు బలహీనతలు సరిచేయబడుతాయి కాబట్టి. ఆయా సంఘాల సమస్యలలో, ఉద్యోగుల సమస్యలలో ప్రాంతీయ సహకార యూనియన్ పరిష్కారానికి చొరవ చూపడమే కాకుండా ఉద్యమానికి మార్గదర్శకము మరియు నాయకత్వము వహించడము వలన విద్యానిది వసూలు సులువుగా అవుతుంది. విద్యానిధి పంపకం : 80:20 విధానం. విద్యానిధిని ప్రాంతీయ సహకార యూనియన్‌లు రాష్ట్ర సహకార యూనియన్ తరపున సంఘాల నుండి వసూలు చేస్తాయి. ఈ నిధిని ప్రాంతీయ సహకార యూనియన్‌కు 80%, రాష్ట్ర యూనియన్‌కు 20% చెందునట్లుగా ఏర్పాటు చేసుకోవచ్చును. లేదా ఇతర రాష్ట్రాలలో ఎలా సర్దుబాటో పరిశీలించాలి.

**కార్యాచరణ :**

- ప్రాంతీయ సహకార యూనియన్‌ల రిజిష్ట్రేషన్, ఉద్యోగుల సర్దుబాటుకు ఒక సంవత్సరము కాల సమయము అవుతుంది.
- అనంతరము ప్రాంతీయ, రాష్ట్ర సహకార యూనియన్‌ల ఎన్నికలు నిర్వహించడము.

**ప్రభుత్వ చేయూతను 2008 వరకు కొనసాగించాలి**

ప్రాంతీయ సహకార యూనియన్‌ల ఏర్పాటుకు ఒక సంవత్సరము. ఎన్నికైన పాలక వర్గాలు స్థిరీకరణ చేసుకొని కార్యకలాపాలపై, నిధుల సమీకరణపై పట్టు సాధింప చేయుటకు కనీసంగా 2 సంవత్సరాలు పడుతుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వము అదనంగా ఇంకా 2005 - 2006 నుండి 2007-2008 వరకు గ్రాంట్ ఇవ్వడము కొనసాగించాలని సహకార సంరక్షణ సమితి విజ్ఞప్తి చేస్తుంది. రేఖా మాత్రంగా ప్రాంతీయ సహకార యూనియన్‌లు ఏర్పాటు సూచిస్తున్నాము. రాష్ట్ర సహకార ఉద్యమ ప్రయోజనాలు, సహకార సంస్థల ప్రయోజనాలు కాపాడుటకు ఈ ప్రతిపాదనను పరిశీలించగలరని మనవి.

సహకార ఉద్యమ సేవలో

S.Bhoome

**(సంభారపు భూమయ్య)**

కన్వీనర్

Scanned by CamScanner

Annexure - I

# REVITILIZATION OF A.P. STATE CO-OPERATIVE UNION

A.P. State Co-Operative Union.

Members : Regional Co-Operative Unions, State and Apex Co-Operatives

Regional Co-Operative Unions :

1. Hyderabad 2. Warangal 3. Ananthapur 4. Cuduppah 5. Krishna 6. East Godavari

Members : All types of Co-operatives of Primary and District level in their respective Area

## ECONOMIC VIABILITY

**Source of Income :** A.P.S.C. ACT 1964, Sec 45 (1): A Society shall, subject to such limit, as may be prescribed, credit 1% of gross profit or gross income in a year as the case may be, to the Co-Operative Education Fund.

Sec 44 (a) and Rule 36 (a): So earmarked for Co-operative Education Fund shall be utilised like this:

1). 30 % shall be paid to APSC Union by 31st October, or before 30 days after issue of Audit Report

2). 20 % shall be utilised for Training of MC and Officers of the Society (APSCU is conducting Training through its six Co-Operative training centres). Hence eligible to receive the amount

3). 50 % shall be utilised for Member Education Programme. APSCU is implementing MEP through its Coop., Education Instructors. Hence APSCU is eligible to receive it.

**No. of Co-Operative Societies in AP : Nearly 60,000**

(Agrl., Coops., Dairy, HWCS, Employees Societies, Urban Banks, DCCB's, Housing, Weaker Sections, TTC, Animal Husbandry and MACS Societies etc., )

Next :-

Scanned by CamScanner

Annexure-11

# REVITILIZATION OF A.P. STATE CO-OPERATIVE UNION

After establishing six Regional Co-Operatinve Unions and having elected it's Management Committees and it's efforts the collection of Education fund will be as follows :

| SL No: | Type of Society | No.of Soceity's in AP | % Society. Pay Edn Fund | No. of Societies Pay EF | 30% EF | col : 5 X 6 | 20% EF Training | Col :5 X 8 | Among 50%, Say 25% EF MEP | col: 10 X 5 | 7 + 9+ 11 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | PACS | 4,600 | 25 | 1,150 | 3,000 | 34,50,000 | 2,000 | 23,00,000 | 2,500 | 28,75,000 | 86,25,000 |
| 2 | FSCS | 68 | 50 | 34 | 3,000 | 1,02,000 | 2,000 | 68,000 | 2,500 | 85,000 | 2,55,000 |
| 3 | Emp. CCS | 3,700 | 25 | 925 | 30,000 | 2,77,50,000 | 20,000 | 1,85,00,000 | 25,000 | 2,31,25,000 | 6,93,75,000 |
| 4 | Urban Banks | 155 | 20 | 31 | 45,000 | 13,95,000 | 30,000 | 9,30,000 | 37,500 | 11,62,500 | 34,87,500 |
| 5 | Housing Societi | 2,450 | 10 | 245 | 22,500 | 55,12,500 | 15,000 | 36,75,000 | 18,750 | 45,93,750 | 1,37,81,250 |
| 6 | Milk Societies | 4,000 | 25 | 1,000 | 3,000 | 30,00,000 | 2,000 | 20,00,000 | 2,500 | 25,00,000 | 75,00,000 |
| 7 | HWCS | 1,500 | 25 | 375 | 3,000 | 11,25,000 | 2,000 | 7,50,000 | 2,500 | 9,37,500 | 28,12,500 |
| 8 | TTCS | 9,000 | 10 | 900 | 3,000 | 27,00,000 | 2,000 | 18,00,000 | 2,500 | 22,50,000 | 67,50,000 |
| 9 | DCCB's | 22 | | 10 | 60,000 | 6,00,000 | | | 1,00,000 | 10,00,000 | 16,00,000 |
| 10 | DCMS | 20 | | 5 | 60,000 | 3,00,000 | 40,000 | 2,00,000 | 1,00,000 | 5,00,000 | 10,00,000 |
| 11 | Dairy Unions | 20 | | 8 | 60,000 | 4,80,000 | 40,000 | 3,20,000 | 1,00,000 | 8,00,000 | 16,00,000 |
| 12 | APCOB | 1 | | 1 | 1,50,000 | 1,50,000 | | | | | 1,50,000 |
| | **TOTAL** | | | | | **4,65,64,500** | | **3,05,43,000** | | **3,98,28.750** | **11,69,36,250** |

The Present Cost of the AP State Co-Operative Management is Rs. 1.80 crores will easily be met from the future revitalised with Regional Co-Operative Unions with the Income of Rs. 11.69 Crores. Hence, the Winding of APSC Union will be Unrealistic.

Scanned by CamScanner